10వ పాఠం ఆగష్టు 29- సెప్టెంబరు 4

# విశ్వసనీయమైన క్రైస్తవ పరిచర్య

**సబ్బాతు మధ్యాహ్నము :** **ఆగష్టు 29**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 2కొరింథి 3:1-9; 2 కొరింథి 4:7-18; 2కొరింథి 5:11-15; కొలొస్స 1:19-23; ఎఫెసి 2:13-16; 2కొరింథి 6:11-7:1; 2కొరింథి 7.**

**కంఠతవచనం : "ఎటుబోయినను, శ్రమపడుచున్నను ఇరికింపబడువారముకాము. అపాయములో నున్నను కేవలము ఉపాయములేనివారము కాము. తరుమబడుచున్నను దిక్కులేనివారముకాము, పడద్రోయబడినను నశించువారముకాము. యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసు యొక్క మరణానుభవమును మా శరీరమందు ఎల్లపుడును వహించుకొనిపోవుచున్నాము" (2కొరింథి 4:8-10).**

గతవారం పాఠములో పౌలు తన నిరాడంబరత్వమును మరియు చిత్తశుద్ధిని ధ్రువపరచుకొని ఆయన మీద వచ్చిన నేరములను అనగా ఆయనకు కొరింథీయులంటే పరస్పర వైరుధ్యమున్నదనియు, వారి యెడల ప్రేమలేదని వచ్చిన ఆరోపణలు నిజము కాదని నిరూపించుకొనెను. ఆయన యొక్క ఆత్మీయ పిల్లల ప్రయోజనము కొరకు నిరంతరము పనిచేసిన వాడు. (2కొరింథి 2:12–17లో తలంపును తీసుకొని దానిని 2కొరింథి 7లో కూడా చర్చించెను. ఆ తలంపును గూర్చి చర్చిస్తూ క్రీస్తు కొరకు విశ్వసనీయమైన క్రైస్తవ సేవ అనగా ఏమిటో చూపించాడు. ఆ విషయములో పౌలు యొక్క తలంపులనుండి మనము ఎన్నో గుణపాఠాలు నేర్చుకొనవచ్చును.

"ఈ వారం మన పాఠములో పౌలు క్రీస్తు కొరకు ఆత్మలను రక్షించే సేవను గురించి 2కొరింథి 3–7లో మాట్లాడుచుండగా, ఆ విషయాలను పరిశీలించబోవుచున్నాము. ఎలెన్ జివైట్ ఈ విధముగా చెప్పెను. పాపులు మారుమనస్సు పొంది సత్యము ద్వారా పరి శుద్ధులైనప్పుడు దేవుడు తన పరిచర్య చేయుటకు ఒక సేవకుని పిలిచెనని ఆయన సేవ ద్వారా అది సాధ్యమయ్యిందని చెప్పుటకు నిదర్శనముగా నిలుచును. ఎవరైతే మారుమనస్సు పొందుదురో వారి హృదయములపై సేవకుల యొక్క అపొస్తలత్వమును గూర్చి సాక్ష్యముగా వ్రాయబడెను. వారి జీవితములు మార్పు చెందుట ద్వారా అవి కూడా సాక్ష్యముగా నిలుచును. మహిమ యొక్క నిరీక్షణగా క్రీస్తు వారి జీవితాలలో బయలుపరచబడును. క్రీస్తు సేవకుడు తన సేవకు గురుతుగా రక్షింపబడిన వారిని ముద్ర వేయబడగా అదే ఆ సేవకునికి గొప్ప బలముగా ఉండును" –ఎలెన్ జి వైట్, అపొ.కార్యములు పుట 328.

– సెప్టెంబరు 5, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఆగష్టు 30

## విశ్వసనీయమైన క్రైస్తవ పరిచర్య యొక్క ఫలములు

**2కొరింథి 3:1-9 చదువుడి. ఏ భావములో మనము క్రీస్తు యొక్క అపొస్తలులుగా ఉందుము?**

గ్రీకుల మరియు రోమీయుల పాలనలో సిఫారసు పత్రికలు ఇవ్వడం సర్వ సాధారణముగా జరిగెడిది. అయితే పౌలుకు అటువంటి సిఫారసు ఉత్తరమేమియు లేదు. కొరింథీయుల జీవితాలలో దేవుని ఆత్మశక్తి తీసుకొని వచ్చిన మార్పు విశ్వసనీయమైన క్రైస్తవ పరిచర్య ద్వారా సాధ్యమైంది అనేది రుజువుగా ఎంచబడెను. అంత గొప్ప మార్పు కొరింథీయులలో పౌలు యొక్క సేవ ద్వారా సంభవించినను పౌలు మాత్రము ఆ సేవా ఫలితము తన జ్ఞానమును బట్టి కొరింథులో ఉనికిలోనికి వచ్చిన క్రైస్తవ సంఘము పడిన ప్రయాస వలన కాదని చెప్పెను (2కొరింథి 3:4-6) ఆయన తన స్వప్రయోజనము ఆశించలేదు. తన పేరు ప్రతిష్టలు అందరికి తెలియాలని ప్రయత్నించలేదు (2కొరింథి 3:5; 1కొరింథి 2:2).

పౌలుతో క్రైస్తవ పరిచర్యను గురించి క్లుప్తముగా చర్చించుచు రెండు నిబంధనలను గూర్చి మాట్లాడెను. మోషే అనుగ్రహించిన ఒక పాతదైనది, మరియు నూతనమైనది పౌలు మరియు ఆయనతో పనిచేసిన సువార్త సేవకుల ద్వారా అనుగ్రహించబడినది. బైబిలును త్వరత్వరగా చదివే వారికి పాతనిబంధన అనునది రక్షణకు సంబంధించి ఎటువంటి నిరీక్షణను ఇవ్వలేదని అనుకుంటారు గాని, అది సత్యము కాదు, నూతన నిబంధనలో రక్షణ దొరికినట్లు పాతనిబంధనలో కూడా రక్షణ దొరికేది. పాతనిబంధన అనగా రక్షణ వార్త ముందుగానే ప్రకటించబడిన సువార్తయైయుంది. "దేవుడు విశ్వాసమూలముగా అన్యజనులను నీతిమంతులుగా తీర్చునని లేఖనము ముందుగా చూచి నీయందు అన్యజనులందరును ఆశీర్వదింపబడుదురు అని అబ్రాహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను" (గలతీ 3:8).

2కొరింథి 3:1-4:6లో పాతనిబంధనను ఒక సాదృశ్యముగా రక్షణను గూర్చి వాడబడెను. అందులో దేవునిని సంతోషపరచుటకు పాతనిబంధన కాలము నాటి ప్రజలు వారి సొంత విధేయత కార్యముల మీద ఆధారపడిరి. అది చట్ట రీత్యా న్యాయ సమ్మతమైన కార్యములుగా ఎంచబడెను. అయితే నూతన నిబంధనలో రక్షణను కోరేవారు. దేవుని కృప మీద పూర్తిగా ఆధారపడిన అనుభవము ద్వారా దేవుని వాగ్దానాలను పొందుకోవాలని ఎదురు చూస్తున్నారు.

సువార్తను నమ్మేవారు, నమ్మనివారు అనే రెండు వేర్వేరు జనుల స్పందనలను గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు. అంతేగాని పౌలు రెండు వేర్వేరు సువార్తలను గూర్చి మాట్లాడుట

లేదు. ఒక రకమైన సువార్త పాతనిబంధనలోను మరొక సువార్త నూతన నిబంధనలోను రెండు సువార్తలున్నవని ఆయన మాట్లాడుట లేదు. ఏలయనగా దేవుడనుగ్రహించేది ఒకే ఒక సువార్త. "మన క్రియలను బట్టి కాక, తన స్వకీయ సంకల్పమును బట్టియు" (2తిమోతి 1:9).

2కొరింథి 2:14–4:6లో కొన్ని చారిత్రాత్మక విషయాలు పేర్కొనబడినవి. వాటిని "మనము ఖండించుటలేదు" –మెక్ నాల్టై –సహజస్థితి, సువార్తను గురించి ధర్మశాస్త్రమును గురించి, సబ్బాతును గురించి పాత, క్రొత్త నిబంధన ఏమి బయలుపరచుచున్నవి? (బెరీన్ స్ప్రింగ్స్, ఎమ్ఐ ఆంద్రూస్ విశ్వవిద్యాలయము ప్రెస్ 2007) పుట 120. అయితే "రక్షింపబడు వారి పట్లను నశించు వారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయైయున్నాము" (2కొరింథి 2:15) మోషే సేవ శిక్ష విధించేదిగా, మరణమునకు దారితీసేదిగా ఎంచబడెను. అయితే పౌలు విషయానికి వస్తే కొరింథులో ఉన్న సంఘము పౌలు సేవను నమ్మారు. ఆయన పరిచర్య నీతికి సంబంధించినదిగా ఉండెను, మరియు అతడు (పౌలు) ఆత్మపూర్ణుడై చేసే సేవ వలన అది జీవము అనుగ్రహించునని నమ్మారు.

**కొరింథులో క్రైస్తవ సంఘమునకు కలిగిన రక్షణ అనుభవమును బట్టి పౌలు పరిచర్య నిజముగానే విశ్వసనీయమైన సేవగా సాక్ష్యము పొందినది.**

## సోమవారం ఆగష్టు 31

# శ్రమ కలుగుట మరియు మహిమ

**2కొరింథి 4:7–18 చదువుడి. పౌలు ఎదుర్కొనిన శ్రమల జాబితాను తయారు చేయుడి. ఆయనకు కలిగిన శ్రమలను ఎట్లా తట్టుకున్నాడు?**

పురాతన బోహీమా దేశపు జాన్ హస్ గొప్ప సంస్కర్త. యేసును గూర్చి ఆయన ఒకసారి ఈ విధంగా పలికాడు. యేసు ఈ లోకమునకు ప్రభువు. మనము నీచమైన చచ్చెడి వారము. అయినప్పటికి మన కొరకు ఆయన శ్రమనొందెను. మనము కూడా ఎందుకు శ్రమ నొందకూడదు, ముఖ్యముగా శ్రమ నొందుట ద్వారా మనము కూడా శుద్ధి చేయబడే అవకాశము ఉన్నపుడు? –ఎలెన్ జి వైట్, మహా సంఘర్షణము, పుట 105.

కొన్ని శతాబ్దములకు పూర్వమే పౌలు అటువంటి శ్రమలను క్రీస్తు కొరకు పొందుటకు తన అంగీకారమును తెల్పెను. ఆయన పగిలిపోయే మట్టికుండ వంటివాడనని ఆయనకు తెలుసు. (2కొరింథి 4:7) ఆయన నిరంతరము తీవ్రమైన ఒత్తిడిలో ఉండేవాడు. కలవరపడుతూ శ్రమలను ఎదుర్కొనేవాడు. క్రిందపడి పోవునంతగా కొట్టినప్పటికి నలిగిపోలేదు. (2కొరింథి 4:8,9) ఆయన శరీరములో యేసు యొక్క మరణమును వెంట తీసుకొని వెళ్ళవలెనని కోరుకున్నాడు. అప్పుడు యేసు యొక్క జీవితమును తనలో అభివృద్ధి పరచుకొనుటకు వీలగును (2కొరింథి 4:10,11).

"యేసు మరణము" అనగా పౌలు బహుశ: యేసు పడిన శ్రమలని అర్ధమైయుంటుంది. అదే విషయాన్ని ముందున్న వాక్యాలలో చెప్పడం జరిగింది. ఇంకొక భావముతో చూసినపుడు "యేసు యొక్క జీవితము" అనే పదజాలము, మరణము నుండి ఆయన నరులను విమోచించిన విషయమును సూచించవచ్చును లేక ప్రస్తుత జీవితమునకు ఆధ్యాత్మిక శక్తిని అనుగ్రహిస్తాడనే భావము కూడా అందులో ఉండవచ్చు. చివరికి ఈ మాటలు యేసు యొక్క పునరుత్థానమునకు సూచిస్తున్నవి. (2కొరింథి 4:12).

ఆశ్చర్యకరముగా "మరణము మరియు జీవము" అనే పదజాలము 2కొరింథి 4:10-12లో మూడుసార్లు ఉపయోగించబడెను. ప్రస్తుత కాలములో జీవము మరణముతో కలిసి ఉన్నది. అయితే భవిష్యత్తులో మహిమకు సంబంధించి అక్కడ మరణము ఉండదు. 'జీవమునే అనుభవిస్తాము' (ప్రకటన 20:14; ప్రకటన 21:4).

ప్రాముఖ్యముగా 2కొరింథి 4:7-18లో సువార్తను ప్రకటించుటను గూర్చి చూపబడెను. ఇక్కడ సున్నితమైన మానవులు సువార్తను ప్రకటించుట ద్వారా ఆ ఘనత మనుష్యులకు దక్కదు గాని, ఆ మహిమ దేవునికే చెల్లును. (2కొరింథి 4:15) అంత తరచుగా ఖండాంతర సువార్త సేవకులు వారు చేసే సువార్త పనిలో ఎక్కువ శ్రమలకు గురికాకపోవచ్చును. మనకు ఎదురయ్యే బాధలు, వేదనలు స్వల్పమైనవి. ఆర్థికపరమైన ఇబ్బందులు కలుగవచ్చును. కాని శాశ్వత మహిమ మన కొరకు వేచియుంది. దానితో పోల్చి చూస్తే మనము పొందే శ్రమలు పొందదగినవే (2కొరింథి 4:17) విశ్వాసులు విశ్వాసము వలననే జీవిస్తారు తప్ప నిజమైన మహిమను చూచి కాదు (2కొరింథి 4:18; 2కొరింథి 5:7). భవిష్యత్తు జీవితము మీద ఉన్న ఈ నిరీక్షణ పౌలు యొక్క మనస్సులో స్థిరముగా నాటుకుపోయినందున ఆయన ఎల్లప్పుడు దేవుడనుగ్రహించు ఆ మహిమను గురించే మాట్లాడేవాడు (2కొరింథీ 5:1-10) ఆయన తన మరణ ప్రాయమైన దేహములను సాదృశ్యముగా తీసుకొని, దానిని ఈ లోకసంబంధమైన గృహమని పిలిచేవాడు. అయితే పునరుత్థానమైన మానవ శరీరమునకు దేవుని యొద్ద నుండి వచ్చిన నివాసము అని పేర్కొనుచు, దీనికొరకై యుగయుగాల నుండి ప్రతి విశ్వాసి గొప్ప నిరీక్షణ కలిగియున్నాడు (2కొరింథి 5:1) అని చెప్పెను.

**మన ఈ జీవితములో ఏమేమి శ్రమలను ఎదుర్కొనుచున్నను, మనకు చివరిగా మన పునరుత్థానమనే నిరీక్షణ (1కొరింథీ 15:52) ఎందుకు ఉన్నది?**

**మంగళవారం** **సెప్టెంబరు 1**

## క్రీస్తు ద్వారా సమాధాన పరచు పరిచర్య

**2కొరింథి 5:11-15 చదువుడి. పౌలు యొక్క పరిచర్య క్రీస్తు కేంద్రముగా ఉన్నదని ఏవిధముగా ఈ వాక్యాలు ప్రదర్శించుచున్నవి?**

పౌలుకు తాను చేసే పరిచర్యను గూర్చిన లెక్కలు క్రీస్తుకు అప్పగించాలని తెలుసు (2కొరింథి 5:10) "ప్రభువు విషయమైన భయము" అంటే ఏమిటో పౌలుకు తెలుసు. క్రీస్తు యొక్క సువార్తను గూర్చి జనులను ఒప్పించెను (2కొరింథి 5:11) ప్రభువు అంటే భయము అనగా పూజ్యభావముతో ఆయన యెడల భక్తిని చూపటం అని అర్థము. ఆవిధంగా క్రీస్తు యెడల పౌలుకున్న ప్రేమ, తన యెడల క్రీస్తుకున్న ప్రేమయందు నమ్మకముంచుట అనే ఈ రెండు విధానాలు కలిసి పనిచేయును. పాతనిబంధన గ్రంథములో ప్రభువుకు భయపడుట అంటే ఆయన మార్గాలను అనుసరించి నడుచుట, ఆయనను ప్రేమించుట,

నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణ ఆత్మతోను ప్రభువును సేవించుట అని అర్థము (ద్వితి 10:12).

పౌలు నిమగ్నమైన పరిచర్య తనను గూర్చి ప్రచారము చేసికొనుట గాదు గాని తన పరిచర్యకు క్రీస్తే కేంద్ర బిందువై యున్నాడని లోకమునకు తెలియపర్చెను. తనను తాను ఎన్నడు మెచ్చుకొనలేదు. ఆయన క్రీస్తునందు అతిశయపడెను (2కొరింథి 12:9) పౌలు ఈవిధముగా చెప్పెను. "అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక. దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడియున్నాము" (గలతి 6:14).

ఆవిధముగా కొరింథీయులు తనను గూర్చి అతిశయపడిరి (2కొరింథి 5:12) అని అంటే ఆయన క్రీస్తు కేంద్రముగా చేయుచున్న పరిచర్య నిమిత్తము వారు అతిశయపడిరి గాని పౌలును గూర్చి అతిశయపడలేదు. అందుకు పౌలు ఎన్నడు వారికి అవకాశము ఇవ్వలేదు.

**2కొరింథి 5:16–21; కొలస్స 1:19–23 మరియు ఎఫెసి 2:13–16 చదువుడి. "సమాధాన పరిచర్య" అనగా పౌలు యొక్క అర్థమేమిటి?**

క్రీస్తు సమాధానపరచు పరిచర్య చేయుటలో అందరికి మించినవాడు. అందుచేతనే ఆయన మనకు కూడా సమాధానపరచు పరిచర్యను ఇచ్చెను (2కొరింథి 5:18) 2కొరింథి 5:16–21లో సమాధానపరచు పరిచర్యను గూర్చి అనేకమారులు చెప్పడం జరిగింది. ఇది పౌలు యొక్క పరిచర్యలో ప్రధానమైన విషయము. అందుచేత అది మనకు కూడా ప్రధానమైనదే.

పాపప్రాయశ్చిత్తార్థమై తన కుమారుని యొక్క మరణము ద్వారా దేవుడు మానవులందరిని తనతో సమాధానపరచుకొనెను. ఏ మనుష్యులైతే దేవునితో సమాధానపడుదురో అట్టి వారందరు నూతన సృష్టియగుదురు. (2కొరింథి 5:17) ఇప్పుడు వారు సమాధానపరిచే వర్తమానమును ముందుకు తీసుకొని వెళుతూ దానిని క్రీస్తు యొక్క సువార్తను ప్రకటించేటపుడు అందులో భాగముగా ఈ వర్తమానమును కూడా ప్రకటించాలి (2కొరింథి 5:19) ఆవిధముగా దేవుడే మన ద్వారా అడుగుచున్నట్లు క్రీస్తుకు రాయబారులముగా పనిచేయవలెను" (2కొరింథి 5:20).

**క్రీస్తు నీకు ఏమి చేసెనో ఒకసారి ఆలోచన చేయి. మన నేరముల కొరకు, పాపము కొరకు దోషులమని, మరణమునకు పాత్రులమని నిందింపబడుచుండగా ఆయన సిలువ మీద చేసిన కార్యమును గురించి ఆలోచించు. మన నేరమును ఆయన మీద వేసుకొని సిలువ మీద మరణించెను. దాని నిమిత్తమై ఆలోచించు. ప్రభువుని గూర్చి తెలియని వారికి నిన్ను నీవు ఏవిధముగా పరిచయము చేసుకుంటావు?**

బుధవారం సెప్టెంబరు 2

**పరిశుద్ధతకు పిలువబడుట**

2కొరింథి 6:3–10లో దేవునితో సమాధానపడమని కొరింథీయులను పౌలు పదేపదే ప్రోత్సహించాడు. దేవుని సేవకుడుగా పరిచర్య చేయుట క్రీస్తును వెంబడించేవానిగా ఉండడమంటే ఎన్ని కష్టములను ఎదుర్కొనాలి. ఎన్ని విజయాలను సాధించాలి అనే విషయములో పౌలు ఒక దీర్ఘమైన జాబితాను గురించి వివరించుచున్నాడు. క్లుప్తముగా బహుకష్టమైన పరిస్థితులను (2కొరింథి 6:4,5లో) పేర్కొనెను. సుగుణములతో కూడిన ప్రవర్తన (2కొరింథి 6:6) పరిచర్య చేయుటకు అవసరమైన సాధనములు (2కొరింథి 6:7) దేవుని పరిచర్యలో ఉండే మంచి చెడులు (2కొరింథి 6:8–10) కొరింథులో ఉన్న క్రైస్తవ సంఘ సభ్యులను దేవునితో సమాధానపడుడి అని ఉపదేశించెను. పవిత్రమైన జీవితమును జీవించమని ఆవిధముగా చేయుటకు వారు అవిశ్వాసుల యొక్క హానికరమైన ప్రభావము నుండి మరియు అపవిత్రమైన విషయాలనుండి వారిని వారు వేరు చేసుకోవాలని సూచించెను (2కొరింథి 6:14–17).

**2కొరింథి 6:11–7:1 చదువుడి. ఈ వాక్యము ప్రకారము పవిత్ర జీవితము ఏవిధముగా ఉంటుంది?**

క్రైస్తవ సంఘము లోపల ఉండవలసిన అనురాగము మరియు ప్రేమ యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఈ వాక్యములలో పౌలు మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పుచున్నాడు (1కొరింథి 6:11–13) విశ్వాసులు దేవునితో సమాధానపడితిరి అని చెప్పుటకు సాక్ష్యముగా వారు ఒకరితోనొకరు సమాధానపడుదురు. నిజానికి వారు సమాంతరముగా (అడ్డముగా) సమాధానపడుటకు ప్రతినిధులుగా ఉంటారు.

అటు తరువాత ఆరు విధానములుగా పరిశుద్ధతకు పిలువబడుటను గూర్చి వివరించడమైనది. అవి ఏవనగా: –

1. మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి (2కొరింథి 6:14)
2. మీరు వారి మధ్య నుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి (6:17)
3. వారి నుండి ప్రత్యేకముగా ఉండుడి (2కొరింథి 6:17)
4. అపవిత్రమైన దేనిని ముట్టుకొనకుడి (2కొరింథి 6:17)
5. "శరీరమునకు మరియు ఆత్మకును సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందుము" (2కొరింథి 7:1)
6. దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసుకొందుము (2కొరింథి 7:1)

పరిశుద్ధుడైన దేవుడు, విగ్రహారాధన నుండి వేరుపడిన పవిత్రమైన జీవితమును మన నుండి కోరుచున్నాడు అనుటకు హెచ్చరికలు చూపించుచున్నాయి.

ఇంకా చూచినచో ఆపై వాక్యాలలో 7 వాగ్దానాలు కూడా ఉన్నవి. అవి క్రైస్తవ సంఘము పవిత్ర ఆలయముగా దాని పాత్ర పోషించవలసి యున్నదని చూపించుచున్నవి.

1. నేను వారిలో నివసించెదను 2. నేను వారి మధ్య సంచరింతును. 3. నేను వారి దేవుడనైయుందును 4. వారు నా ప్రజలైయుందురు 5. నేను మిమ్మును చేర్చుకొందును 6. నేను మీకు తండ్రినై యుందును 7. మీరు నాకు కుమారులును కుమార్తెలునైయుందురు (2కొరింథి 6:1617,18).

2కొరింథి 6:16లో ఉన్న 4 వాగ్దానములు 2కొరింథి 6:17లో ఉన్న మూడు ఆజ్ఞపూర్వక వాగ్దానాలకు ఆధారముగా ఉన్నవి. (2కొరింథి 6:17 ఆరంభములో అందు నిమిత్తమై అనే మాటను చూడుము దీని ప్రకారము పవిత్రత అనునది ఒకని ప్రయాసవలసన కలిగేది కాదు గాని అది పరిశుద్ధాత్మ హృదయములో పనిచేయుట వలన కలుగుతుందని నిరూపించును. ఆవిధముగా పవిత్రత దేవుని నుండి కలిగే ఫలితమైనను విశ్వాసులు చేయవలసిన పాత్రను వారు నిర్వహించవలసి యుంది. వారిలోనుండి ప్రతి అపవిత్ర ఆచారములను విగ్రహారాధనను తిరస్కరించవలసియున్నది.

**పరిశుద్ధత అనగా ఏమిటని 2కొరింథి 6:16-18లో దేవుని వాగ్దానములు ఏమి చెప్పుచున్నవి?**

**గురువారం** **సెప్టెంబరు 3**

## ఆదరణ మరియు ఆనందము

**2కొరింథి 7 చదువుడి. కొరింథీయులు మారుమనస్సు పొందారు అనే వార్త వినిన తరువాత పౌలు ఏవిధంగా స్పందించాడు?**

"మీరు మా హృదయములలో ఉన్నారు" అనే ఈ పదజాలము నుండి ఎంత ప్రేమ ఉన్నట్లు కనిపిస్తున్నది? (2కొరింథి 7:3; 2కొరింథి 6:11 చూడుడి) తనలో ఉన్న లోతైన ప్రేమకు కొరింథులో ఉన్న సంఘ సభ్యులు కూడా ప్రతిస్పందించాలని పౌలు కోరుతూ ఈవిధముగా చెప్పెను. "మా కొరకు మీ హృదయములో చోటు ఉంచండి" (2కొరింథి 7:2) "మీ హృదయములలో" అనే పదజాలము మొట్టమొదట ఉన్న గ్రీకు బైబిలులో లేదు. అయితే గ్రీకు బైబిలును ఇంగ్లీషు భాషలోనికి తర్జుమా చేసేటపుడు ఆ పదములను చేర్చిరి. ఆవిధముగా ఆ పదజాలమును చేర్చుట సరియైన విధానమే. ఎందువలనంటే ఆ సందర్భము దానికి అనుగుణ్యముగానే ఉన్నది. బలపర్చుచున్నది.

నిజానికి కొరింథీయులు వారి హృదయాలను పౌలుకు, తోటి పనివారికి తెరిచేయుంచారు. వారు చెప్పేది వినుటకు సిద్ధముగా ఉన్నారు. అందువలననే 4వవచనములో ఆనందముతో ఉప్పొంగుచున్నాను అని పౌలు చెప్పాడు. ఆ ప్రత్యేక సమయములో పౌలు మాటలు ఎంత అనుకూలముగా ఉన్నవో మనము చూడవచ్చు. "మీ యెడల నేను బహుధైర్యముగా మాటలాడుచున్నాను. మిమ్మును గూర్చి నాకు చాలా అతిశయము కలదు. ఆదరణ నిండుకొనియున్నాను. మా శ్రమ యంతటికి మించిన అత్యధికమైన ఆనందముతో ఉప్పొంగుచున్నాను" (2కొరింథి 7:4) పౌలు గొప్ప ఆదరణతోను, ఆనందముతోను

నిండియుండెను. మన ప్రాంతీయ సంఘాలలో, విశ్వాసులైన సభ్యులు విశ్వాసముతో తమను తాము క్రీస్తుకు సమర్పించుకొనుట ద్వారా దేవుని సేవకులకు ఎంత ఆదరణను మరియు ఆనందమును కలుగజేయుచున్నారు? ఇది అందరూ ఆలోచించదగిన విషయము.

2కొరింథి 7:5–16లో పౌలు తాను పొందిన ఆదరణ మరియు ఆనందమును బట్టి ఇంకా లోతుగా వివరిస్తున్నాడు. ఈ రెండు భావాలు ఆ వాక్యాలలో ప్రధానాంశములుగా కనిపిస్తున్నవి. క్రియాపదము “పారాకేలియో” (ఓదార్చుటకు) లేక నామ వాచకమైన “పారాక్లెసిస్” (ఆదరణ) అనే ఈ పదములు 2కొరింథి 7లో 7సార్లు ఉపయోగించబడెను. ఈ పత్రికలోని ఈ భావము దేవుని యొద్ద నుండి ఆదరణ పొంది ఏవిధముగా ఆరంభించబడెనో, ఆవిధముగానే ముగింపు చేయబడెను (2కొరింథి 1:3–7) 2కొరింథి 7లో పౌలు పొందిన ఆదరణ ఆయన వ్రాసిన కఠినమైన పత్రిక తీసుకొని వచ్చిన మార్పును బట్టి ఆనందించుచున్నాడు.

“ఈ విధమైనటువంటి ఆదరణ కలుగుట, తీతు తీసుకొని వచ్చిన అనుకూలమైన నివేదిక వలన కలిగినను చిట్టచివరిగా పౌలు అనుభవించిన ఆదరణ, ఆనందమునకు దేవుడే ప్రతినిధిగా వ్యవహరించెను (2కొరింథి 7:6) దేవుడే కనికరము చూపువాడు కష్టకాలాలలో ఆయనే ఆదరణ అనుగ్రహించును” (2కొరింథి 1:3,4).

ఆశ్చర్యకరముగా పౌలు ఆదరణతో నింపబడుటయే గాక, ఆయన ఆనందముతో ఉన్నాడు (2కొరింథి 7:4,7,13) ఎంతో బాధతో పత్రిక వ్రాసినను, ఆ బాధలో పశ్చాత్తాపము కొరకు వేచి చూచెను (2కొరింథి 7:9–11) కొరింథీయులు కూడా ఎంతగానో దేవునికి సంబంధించిన రీతిలో విచారమును కనుపరచిరి (2కొరింథి 7:11) “రక్షణను కలిగించే మారుమనస్సు వారికి కలిగెను” (2కొరింథి 7:10) ఆయనకు ఇంతకు మించినఆనందమెక్కడ నుండి లభించును?

**మీ జీవితంలో మీరెపుడైన దేవునికి సంబంధించిన విచారము పొందారా? అది దేవుని చిత్తము ప్రకారము సంభవించినదని మీకెట్లు తెలుసు?**

## శుక్రవారం సెప్టెంబరు 4

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ అపొ॥ కార్యములులోని “వర్తమానమును పాటించుము” పుట 323–334.

గత వారము ఇక్కడ పేర్కొనిన వర్తమానమునే చదివియున్నాము. దానిని చదువుట ద్వారా మేలు కలుగుతుంది. ఈ వారం పౌలు కొరింథీయులకు కొంచెము కఠినముగా వ్రాసిన పత్రిక విషయంలో మరికొంత లోతుగా చదివెదము. పౌలు వ్రాసిన కఠినమైన పత్రిక దానిని వ్రాయుటకు కారణమైన ఆయన భావములు మరియు కొరింథీయులలో ఆ పత్రిక చదివిన తరువాత మారుమనస్సు కలిగినదని తెలుసుకున్న పౌలు ఎంతగానో సంతోషించి యుండెను. ఈ పరిణామములు నేడు మన పరిస్థితులకు పౌలు కొరింథీయుల

మధ్య జరిపిన సేవను గూర్చి తెలుసుకొన్న వారమై మనలో ఎటువంటి మార్పు వస్తుందో మరియు పౌలు యొక్క వాస్తవికత సేవ ద్వారా మనము క్రీస్తు కొరకు చేసే పనిలో నేర్చుకొనే గుణపాఠములు ఏమిటనే విషయాలను తెలుసుకోవాలి.

ఈ విశ్వమునకు పతనమైన ఈ లోకమునకు పతనము కాని ఇతర లోకములకు దేవుని యొద్ద క్షమాపణ దొరుకుతుందని దేవుని ప్రేమను బట్టి మనము ఆయనతో సమాధానపరచబడుదుమని తెలియపర్చబడవలసి యున్నది. మానవుడు మారుమనస్సు పొంది నలిగిన హృదయముతో మన పాపములు క్షమింపబడులాగున క్రీస్తు సిలువ మీద ప్రాణమును అర్పించెను. ఆవిధముగా దేవుడు తనతో సమాధానపడెను అని గుర్తించగలడు –ఎలెన్ జి వైట్, విద్యకు సంబంధించి ప్రత్యేక సాక్ష్యములు పుట 223.

"క్రైస్తవ సంఘముగా మనకు గొప్ప వెలుగు అనుగ్రహింపబడెను. ఆ వెలుగు లోకమునకు ఉపయోగకరముగాను దీవెనకరముగాను ఉండాలని దానిని మనకు అప్పగించెను. సమాధానపరిచర్య అనుగ్రహింపబడెను. పై నుండి వచ్చు శక్తితో మనుష్యులను దేవునితో సమాధాపడుడి అని మనము బ్రతిమాలాడవలెను" –వైట్ ఉత్తరము 32, 1903.

దేవునితో ఒకసారి సమాధానపడినపుడు ప్రజలు పరిశుద్దత కలిగియుండుటకు కోరుకొనవలెను. 2కొరింథి 7:1 మీద ఎలెన్ జివైట్ వ్యాఖ్యానము చేస్తూ, దేవుని యందు భయముతో పరిశుద్ధతను కోరుకొనాలి (2కొరింథి 7:1) ఆమె ఇంకా ఈవిధముగా అంటున్నారు. నూతనముగా మారుమనస్సును పొందిన వారిని పౌలు ప్రోత్సహిస్తూ "మీరు స్వయం పోషకులుగా ఎదుగుచున్న క్రైస్తవులుగా విశ్వాసమునందు బలముగా, పట్టుదలయందు దీక్షగలవారుగా పూర్ణ హృదయముతో వారు దేవునికి సమర్పించుకొని ఆయన రాజ్య వ్యాప్తి కొరకు పనిచేయవలెను" –ఎలెన్ జి వైట్, అపొ.కార్య. పుట 201.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పౌలు మనలను "మట్టి కూజాలు" వంటివారము. దానిలో సువార్త అనే ధన నిధి ఉన్నది. (2కొరింథి 4:7) మానవులుగా అన్నిరకములైన బలహీనతలు కలిగిన వారుగా సువార్త ప్రకటనను బలహీనపర్చకుండా ఎట్లా బలపర్చగలము? ఎలా ముందుకు తీసుకొని వెళ్ళగలము?
2. మీరు ఒక నూతన సృష్టి (2కొరింథి 5:17) అనగా ఏమి? ఇది మన అనుదిన జీవితాలను ఎట్లు మార్చి వేయగలదు? క్రీస్తు మిమ్మును నూతన మనుష్యులుగా ఎట్లు చేయును?
3. 2కొరింథి 6:4,5లో సువార్త నిమిత్తం ఎదురయ్యే కష్టాల జాబితా పౌలు తెల్పెను. పౌలు వాటిని ఏవిధంగా ఎదుర్కొనెను (2కొరింథి 6:6,7). ఈ సమాచారము మీ కష్టాలను అధిగమించుట కెట్లు సహాయపడును?
4. దేవుని సంబంధమైన విచారములు ఈ లోక విచారముల మధ్య ఉన్న తేడాలను పౌలు వివరించెను (2కొరింథి 7:10) ఏవిధంగా మారుమనస్సు పొందుటకు సంబంధమున్నది?

❋✶❋